# సిద్దిపేట జిల్లా స్పెషల్ ఎడ్యుకేషన్

-టీచర్స్ సంఘము ఎన్నిక
-అధ్యక్షుడిగా ఆస అనిల్ కుమార్
-ప్రధాన కార్యదర్శిగా
-పంజాల ప్రశాంత్ కుమార్
-స్పెషలెడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్
సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గం
ఏకగ్రీవంగా ఎన్నిక





-అధ్యక్షులు
ఆస అనిల్ కుమార్



-పంజాలప్రశాంత్...
ప్రధాన కార్యదర్శి

మనప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా, మే17:స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా సమావేశం తేదీ 16-05-2025 రోజున జరిగింది. ఈ సమావేశంలో కొత్త జిల్లా కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. జిల్లా అధ్యక్షుడు ఆస. అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి పి. ప్రశాంత్ కుమార్ ఉపాధ్యక్షులు కే.రాజశేఖర్ ట్రెజరర్ జె శ్రీకాంత్ జాయింట్ సెక్రటరీ ఎం.సుకన్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆస. అనిల్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు విద్యా నాణ్యతను మరింత మెరుగుపరచడానికి కట్టుబడి పనిచేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా లోని స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ పాల్గొన్నారు.

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్ మే10:మండల క్రికెట్ పోటీల ప్రారంభంచదువుతోపాటు క్రీడల్లో రాణించాలివెలికట్ట గ్రామంలో శనివారం రోజు క్రికెట్ ఆటల పోటీలను ప్రారంభించారు కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రవీందర్ నగర్ తాజా మాజీ సర్పంచ్ వాసరి లింగారావు, పిఎసిఎస్ డైరెక్టర్ బూరుగుల సురేందర్ రావు, ఆరుట్ల సంపత్ లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కొండపాక మండల పరిధిలోని అన్ని గ్రామాల యువతీ యువకులలు ఈ పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోని క్రీడల్లో రాణిస్తూ దుమపానం, మద్యపానం, డ్రగ్స్ లాంటి చెడు అలవాట్లకు బానిసలుగా మారకుండా , ఆన్లైన్ గేమ్ లు, బెట్టింగ్ లకు దూరం ఉండాలంటూ మొబైల్ ఫోన్ ను ఎక్కువగా వాడుతూ సమయం వృధా చేసుకోకుండా చదువులతో పాటు క్రీడల్లో ప్రవీణ్యం పొందితే మానసిక ప్రశాంతతతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుంది అన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల ఫిజికల్ ఫిట్నెస్ కలుగడమే కాకుండా ఆర్మీ లో ఉద్యోగాలు పొంది దేశ రక్షణలో సేవలందించే

మనప్రజాప్రతినిధి//ఉమ్మడి వరంగల్ మే10:తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలనీ రైతుల ఆవేదన హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం సుదన్ పల్లి గ్రామం లో ఐకేపీ సెంటర్ లో ఆరబోసిన ధాన్యం అకాల వర్షాలకు నేలమట్టం అయింది. దీంతో రైతులు దిగ్భ్రాంతికి లోనై ప్రభుత్వం ఎలాగైనా వడ్లను కొనుగోలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేసారు. వడ్లు నింపడానికి సంచులు (బార్దన్) లేక ఎక్కడ ధాన్యం అక్కడే కుప్పలుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం భారీగా కురిసిన గాలి వానకు కుప్పలుగా ఉన్న ధాన్యం మొత్తం తడిసి కుంటలు గా మారాయని తెలిపారు. చాలా రోజుల నుండి సంచులు (బార్దన్) దొరకక ఇబ్బంది ఉందని ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ఐకెపి సెంటర్ నుండి ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.



# ప్రజలకు మాక్ డ్రిల్

## అవగాహన సదస్సు



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్ మే10:జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అరుంధతి నగర్ లో 99బ్యాచ్ కమాండెట్ విజయ్ కుమార్ వర్మ ఆధ్వర్యంలో ఆర్ ఏ ఎఫ్ బలగాలు మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించాయి .భారత్-పాక్ మధ్య యుద్ధ వాతావరణ ఏర్పడటం వలన భారత పౌరులను అప్రమత్తంగా ఉండే విధంగా ఆర్ ఏ ఎఫ్ బలగాలతో ప్రజలకు మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. యుద్ధ వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురుపడ్డ, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఆర్ ఏ ఎఫ్ బలగాలు ఎప్పుడు తోడుగా అండగా ఉంటాయని ప్రజలు ఎవరు కూడా ఇబ్బందులకు, భయభ్రాంతులకు గురి కాకుండా ధైర్యంగా ఉండాలని ఆర్ ఏ ఎఫ్ బలగాలు మాక్ డ్రిల్ నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించారు.



# చేపల వేటకు వెళ్ళిన

## యువకుడు మృతి



మనప్రజాప్రతినిధి//చేగుంట మే10,: చేపల వేటకు వెళ్ళి చెరువులో మునిగి యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్,తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రానికి చెందిన చందంపేట నరేష్ (30), అవివాహితుడు, రోజు వారీ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం చేపల వేటకని మండల కేంద్రంలోని ఖాన్ తలాబ్ ( కాముని చెరువు) కు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మునిగిపోయాడు. నరేష్ కుటుంబ సభ్యులు అతను బంధువుల వద్దకు వెళ్ళాడని భావించారు. శుక్రవారం మధ్యాహ్నం చెరువులో మృతదేహం తెలిగా నరేష్, నీట మునిగాడన్న విషయం తెలిసింది. విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ సిబ్బంది తో సంఘటనా స్థలానికి చేరుకుని శవాన్ని పంచనామా నిర్వహించి, పోస్ట్ మార్టం నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రి కి తరలించారు. నరేష్ బంధువుల ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.

# చిన్నారుల్లో దాగి ఉన్న చిత్ర కళ



మనప్రజాప్రతినిధి//ఉమ్మడి వరంగల్ మే10: చిన్నారుల్లో దాగి ఉన్న చిత్ర కళని వెలికి తీయడమే సంస్థ లక్ష్యం సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల హనుమకొండ కేంద్రంగా మూడు సంవత్సరాల క్రితం నెలకొల్పబడిన సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ 22 వ చిత్రకళా పోటీలను శనివారం హన్మకొండలో గల తనిష్క్ షోరూం లోని కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇలాంటి కళల్ని ప్రోత్సహించే పోటీల్లో పాల్గొని వేసవి సెలవులను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని, మాతృ భాషను మర్చి పోవద్దని, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని పిల్లలను ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమాలను ఒంటి చేత్తో నడిపిస్తున్న సంస్థ డైరెక్టర్ సాగంటి మంజులకు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయాలని అభినందించారు. మంజుల మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న కళల్ని గుర్తించి, ప్రోత్సహిస్తే భవిష్యత్తులో వారు మంచి స్థాయికి ఎదుగుతారని తల్లిదండ్రులకు సూచిస్తూ పిల్లల్లో దాగి ఉన్న చిత్ర కళని వెలికి తీయడమే తన సంస్థ లక్ష్యమని అన్నారు. మాతృ దినోత్సవం సందర్భంగా మాతృదేవోభవ అనే అంశం పైన 4 విభాగాలుగా నిర్వహించిన ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ముఖ్య అతిధి చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులను, పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బన్న ఐలయ్య తో పాటు తనిష్క్ షో రూమ్ మేనేజర్ హరినాథ్, ప్రముఖ కార్టూనిస్ట్ చంద్ర, పిల్లలు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లాతేదీ ,10 ,మే : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సుభాష్ నగర్ కి చెందిన భవన నిర్మాణ కార్మికూడా వెంగల నవీన్. రెండు కిడ్నీలు. మరియు లివర్ చెడిపోయయి రెక్కాడితే గానీ కడుపు నిండానీ ఆ కుటుంబని అండగ అక్కెనపెల్లి భాస్కర్ అండ్ టీం 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో. భవన నిర్మాణ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు. అక్కెనపెల్లి భాస్కర్.వెంగల శ్రీనివాస్.చిలుక నర్సింలు.నవీన్ భార్య సరిత. అక్షయ. ఐశ్వర్య. వైశాలి లు పాల్గొన్నారు. అక్కెనపెల్లి భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నవీన్ కుటుంబనికీ డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరారు ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి నవీన్ కుటుంబానికి సహాయం చేయాలని కోరడం జరిగి

# యువత క్రీడా పోటీలను

## సద్వినియోగం చేసుకోవాలి



-ఎస్ఐ రవీందర్ నాయక్

నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి, మే10: నేరేడుచర్లమున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నర్సయ్య గూడెంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును శనివారం స్థానిక ఎస్ ఐ రవీందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీరానికి దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న అంబేద్కర్ యూత్ ను ఎస్ఐ రవీందర్ నాయక్ అభినందించారు. కార్యక్రమంలో అలక సైదిరెడ్డి,నూకల సందీప్ రెడ్డి,మన్నెం దుర్గారావు,బొరిగొర్ల ఉపేందర్,కంపసాటి కృష్ణ,నాగరాజు,మలిగిరెడ్డి మల్లారెడ్డి,కంభం భగవంత రెడ్డి,ఉదయ్ సింహారెడ్డి,మన్నెం సతీష్,మన్నెం వెంకన్న,నన్నేపంగ శ్రీను,బిక్షం,సందీప్,నాగరాజు,సైదులు నాయుడు,యారవ సురేష్,చారి,ధనుష్,ఉదయ్,చందు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

మన ప్రజా ప్రతినిధి / ఉమ్మడి వరంగల్:వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం (12/05/2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిపాలన పరమైన కారణాల వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు, ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.